


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 7 జూన్ 2024 12పేజీలు


## కరీంనగర్‌లో
# బీఆర్ఎస్ బీటలు..??

- అసెంబ్లీ...పార్లమెంటు ఎన్నికల్లో వ్యత్యాసం
- కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో భారీగా తగ్గిన ఓట్లు
- రెండు ఎన్నికల్లో 62,845 ఓట్ల తేడా
- నాయకుల నుండి లోపించిన సహకారం...??
- ఓటమికి కారణం అదేనా...??

2లో..

సూర్య కరీంనగర్ ప్రతినిధి
బోనాల వెంకటేశ్



ఒకప్పుడు కరీంనగర్ అంటేనే బిఆర్ఎస్ పార్టీకి కంచుకోట...కానీ ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మూడో స్థానానికి పడిపోవడం ఆ పార్టీలో కలవరానికి గురి చేసింది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ రెండవ స్థానంలో ఉంది.కానీ ప్రస్తుత ఎన్నికల్లో మూడవ స్థానానికే పరిమితం అవడంతో కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

## బండి సంజయ్‌కి
# మంత్రి పదవి..??

- రెండవ సారి భారీ మెజారిటీతో విజయం
- పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి భాద్యతలు
- ప్రధాని మోదీ ఆశీర్వాదం... అండ...
- అన్ని కలిస్తే కేబినెట్ బెర్త్ ఖాయం

2లో..



సూర్య కరీంనగర్ ప్రతినిధి
బోనాల వెంకటేశ్






2లో..

## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో
# బిఆర్ఎస్ ప్యానల్ జయకేతనం


- హెూరా హెూరీగా సాగిన పాలకవర్గ ఎన్నికలు
- మెజారిటీ స్థానాలు కైవసం చేసుకున్న బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు
- బ్యాంకు చైర్మన్ గా రాపల్లి లక్ష్మీనారాయణ?

సూర్య రాజన్న సిరిసిల్ల





# కరీంనగర్లో బీఆర్ఎస్ బీటలు..??



- అసెంబ్లీ...పార్లమెంటు ఎన్నికల్లో వ్యత్యాసం
- కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో భారీగా తగ్గిన ఓట్లు
- రెండు ఎన్నికల్లో 62,845 ఓట్ల తేడా
- నాయకుల నుండి లోపించిన సహకారం...??
- ఓటమికి కారణం అదేనా...??

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
**బోనాల వెంకటేశ్**

కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 282163 ఓట్లు రాగా కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో 29334, హుజురాబాద్ లో 47379,మనకొండూరులో 32095,సిరిసిల్లలో 65811,చొప్పదండిలో 26808,హుస్నాబాద్ లో 41298,వేములవాడ అసెంబ్లీ పరిధిలో 38142 ఓట్లు వచ్చాయి. కరీంనగర్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల తేడా 62845గా ఉంది.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్,హుజురాబాద్,సిరిసిల్ల స్థానాలను గెలుచుకుంది.కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి ప్రధాన పార్టీలు పోటీపడగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్ తన సమీప అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పై స్వల్ప మెజారిటీతో గెలుపొందారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు 92179 ఓట్లు రాగా,బీజేపీకి 89016 ఓట్లు,కాంగ్రెస్ పార్టీకి 40067 ఓట్లు వచ్చాయి.కానీ పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో మాత్రం బిఆర్ఎస్ పార్టీకి భారీగా ఓట్లు తగ్గాయి. ఈ పార్టీకి కేవలం 29334 ఓట్లు వచ్చాయి.బీజేపీ పార్టీకి ఏకంగా 123127 ఓట్లు,కాంగ్రెస్ 63755 ఓట్లు వచ్చాయి.బీజేపీ పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ మెజారిటీలో ఎక్కువ ఓట్లు ఈ అసెంబ్లీ పరిధిలో రావడం ఆలోచించదగ్గ విషయం...ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమికి కారణం అదేనని కొందరు భావిస్తున్నారు.కేవలం ఒక్క కరీంనగర్ అసెంబ్లీ స్థానంలో ఇంత భారీగా ఓట్లు తగ్గడం...ముఖ్యంగా ఆ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ లో వుంటూ కూడా ఇంత తక్కువ ఓట్లు రావడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది.స్థానిక నాయకులు పార్టీ అభ్యర్థికి సహకరించక పోవడం వలనే ఓట్లు రాలేదన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది.దీనికి తోడు అసెంబ్లీ పరిధిలోని కొందరు బిఆర్ఎస్ నాయకులు భూ కబ్జా కేసుల్లో అరెస్ట్ కావడం, ఎన్నికల ముందు కార్పొరేటర్లు,నాయకులు పార్టీ మారడం కూడా ఎన్నికలపై ప్రభావం చూపి ఓట్లు రాలేదని తెలుస్తుంది.

# బండి సంజయ్‌కి మంత్రి పదవి..??

- రెండవ సారి భారీ మెజారిటీతో విజయం - పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు
- ప్రధాని మోదీ ఆశీర్వాదం... అండ... - అన్ని కలిస్తే కేబినెట్ బెర్త్ ఖాయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
**బోనాల వెంకటేశ్**



కరీంనగర్ ఎంపీగా సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో రెండవ సారి ఘన విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో కరీంనగర్ రికార్డు బద్దలు కొడుతూ భారీ మెజారిటీతో గెలిచారు. సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఎంపి స్థాయికి ఎదిగారు.పార్టీలో కూడా అంచెలంచెలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా,ప్రస్తుతం బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించింది కేంద్ర మంత్రి పదవి రేసులో బండి సంజయ్ ముందున్నారు.బండికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశీర్వాదం, ఆర్ఎస్ఎస్ అండదండలు పుష్కలంగా ఉండడంతో మంత్రి పదవి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మరోవైపు బిసి సామాజిక వర్గానికి చెందినవారు కావడం...మంత్రి పదవి ఇస్తే ప్రజల్లో మంచి సంకేతం ఇవ్వడంతో పాటు...పార్టీ అభివృద్ధికి దోహదపడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం అవుతుందని భావిస్తున్నారు. అన్ని కలిసి వస్తే ఈ సారి కేంద్ర మంత్రి వర్గంలో బండికి స్థానం దక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

# రైతులు అన్ని రకాల పంటలు సాగు చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారిని వాణీ**

**సూర్య,రాయికల్1**



రైతులు తమ భూములకు అనువైన అన్ని రకాల పంటలను సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులు బి.వాణీ అన్నారు.రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో వానాకాలం పంటల సాగులో ముందస్తు ప్రణాళిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని వాణీ మాట్లాడుతూ రైతులు ఒక్క వరి పంట పైన ఆధారపడకుండా అన్ని రకాల పంటలు పండించాలని చేపల పెంపకం,పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం,పామాయిల్ లాంటి పంటలు వేసుకోవాలని అన్నారు.భూసారం పెంచే విధంగా పొలాల్లో పచ్చి రొట్ట ఎరువులను విరివిగా పెంచాలని,అప్పుడే పంటల్లో అనుకున్న దిగబడులను పొందవచ్చును అన్నారు. దత్తత గ్రామ రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలతో పంటలు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది ఇతర గ్రామాల వారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం వివిధ రంగాల శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆర్ ఏ ఆర్ఎస్ నుండి వాతావరణం లోని మార్పులు,వర్షం ఎప్పుడు వస్తుందో గమనించి రైతులకు ముందస్తు సమాచారాన్ని తెలియజేస్తున్నామని అన్నారు.ప్రతి రైతు వారి పొలంలోని మట్టి పరీక్షలు చేయించుకొని,దానికి అనుగుణంగానే ఎరువులు వాడుకోవాలని సూచించారు.చీడపీడల యాజమాన్య పద్ధతుల గూర్చి వివరించారు.వివిధ పంటలలో ముందస్తు అంచనా ధరల సమాచారాన్ని,కూరగాయ సాగులో మెలకువల గూర్చి తెలిపారు.వానకాలం యాసంగిలో ఏ రకమైన వరి విత్తనాలు విత్తుకోవాలో శాస్త్రవేత్తలు వివరించారు.వరి, మొక్కజొన్న,పసుపు,కంది,పత్తి లాంటి పంటల్లో యాజమాన్య పద్ధతుల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో దత్తత గ్రామ ఇన్చార్జ్ డాక్టర్ డి ఏ రజినీ దేవి,శాస్త్రవేత్తల బృందం,రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు అత్తినేని శంకర్,సంఘం డైరెక్టర్లు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్యానల్ జయకేతనం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

హోరాహోరీగా సాగిన సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్యానల్ జయకేతనం ఎగరవేసింది. 12 మంది డైరెక్టర్లకు గాను ఎనిమిది మంది డైరెక్టర్లు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వారే గెలుపొందడంతో చైర్మన్ స్థానం బిఆర్ఎస్ ప్యానల్ కైవసం చేసుకోనుంది. గురువారం స్థానిక విద్యానగర్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల పోలింగ్ జరిగింది. మొత్తం 12 డివిజన్లకు గాను 61 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది.అనంతరం ఓట్ల లెక్కింపు పూర్తి చేసి సాయంత్రం 4:30 కి ఫలితాలను ప్రకటించారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తాము బలపరిచిన అభ్యర్థులతో ప్యానల్ ఏర్పాటు చేసి హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. ఉత్కంఠ భరితంగా సాగిన బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. ఎనిమిది మంది అభ్యర్థులు విజయం సాధించడంతో అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొంద నున్నారు. మొత్తం 12 డైరెక్టర్ స్థానాలలో ఎనిమిది స్థానాలు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా,ఒక స్థానంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి, ఒక స్థానంలో బిజెపి బలపరిచిన అభ్యర్థి గెలుపొందారు. మరో రెండు స్థానాల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసిన వారు విజయం సాధించారు. ఫలితాల అనంతరం గెలుపు పొందిన ఎనిమిది మంది అభ్యర్థులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు క్యాంపుకు తరలించారు.

**- 3000 దాటిన ఓటు రేటు**

అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో ధన ప్రవాహం స్పష్టంగా కనిపించింది.డైరెక్టర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఒక్కో ఓటుకు మూడు వేలకు పైగా వెచ్చించినట్లు సమాచారం. పోలింగ్ ముగియడానికి ముందు కొంతమంది ఓటర్లకు 5 వేలకు పైగా ఇచ్చి ఓటు వేయించుకోవడం విశేషం.

**- బ్యాంకు చైర్మన్ గా రాపల్లి లక్ష్మీనారాయణ?**

సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా ఒకటవ వార్డు నుండి గెలుపొందిన రాపెల్లి లక్ష్మీనారాయణ ఎన్నిక కానున్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ ప్యానెల్ ఏర్పాటు చేసినప్పుడే చైర్మన్ గా రాపెల్లి లక్ష్మీనారాయణ పేరు బలంగా వినబడింది. ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్యానల్ గెలుపొందడంతో బ్యాంకు చైర్మన్గా రాపల్లి లక్ష్మీనారాయణ ఎన్నిక లాంఛనం కానుంది.

**గెలుపొందిన అభ్యర్థులు వీరే...**

1. రా పెల్లి లక్ష్మీనారాయణ, 2. గుడ్ల సత్యానంద్, 3. చొప్పదండి ప్రమోద్ 4. అడగట్ల మురళి, 5 పార్టీ కుమార్ రాజ్, 6. బుర్ర రాజు, 7. వేముల సుక్కమ్మ , 8. అడ్డగట్ల దేవదాస్, 9. ఏనగందుల శంకర్, 10. వలస హరిణి 11. పత్తిపాక సురేష్, 12. కోడం సంజీవ్

## అధికారులు అంకితభావంతో పనిచేయాలి

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండలకేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం రోజు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం నేను కూడా ఫ్రెండ్లీగా ఉంటానని, అధికారులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం నిర్వహించినప్పుడు కాకుండా ఎప్పటికప్పుడు సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధికారులు సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తూ ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉండాలని అన్నారు. వర్షా కాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు విత్తన కొరత లేకుండా చూడాలని,జీలుగు,జనుము రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.తప్పా తాలు లేని వరి వంగడాలను రైతులకు అందించాలని,నకిలీ విత్తనాలను అరికట్టాలని తెలిపారు. కథలాపూర్,మేడిపల్లి,భీమారం మండలాల ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించే కలికోట సూరమ్మ చెరువుప్రాజెక్ట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ ఆస్పత్రికి పోకుండా సర్కారు దవాఖానా పై నమ్మకం కలిగించాలని అన్నారు .గ్రామాలలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసు కొందామని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు,ఎంపీపీ దోనకంటి ఉమాదేవి,మేడిపల్లి, భీమారం మండ లాల తహసీల్దార్ లు వసంత,రవికిరణ్ లు,ఎంపిడిఓ చిరంజీవి, అన్నిశాఖల అధికారులు,అన్ని గ్రామాల ఎంపీటీసీలు స్పెషల్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బడులు వద్దు, ప్రభుత్వ బడులు ముద్దు

**– 6 నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం**

**సూర్య చిగురుమామిడి**

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని చిగురుమామిడి మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. పాఠశాల నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 06 తేదీ నుండి 19 తేదీ వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యాబోధన జరుగుతుందని, బడి ఈడు పిల్లలని తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు.



ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు- నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగి జావ, రెండు జతల దుస్తులు, ఈ సంవత్సరం ఫ్రీ షూస్ కూడ ఉచితంగా పంపిణీ చేయడం జర్నుతుందన్నారు. డబ్బులు వృధాగా ఖర్చు చేయకుండా ,మంచి విద్యార్హత గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాల లో పిల్లలను చేర్పించాలని కోరారు, గ్రామ నాయకులు, బొమ్మనపల్లి గల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సి.ఏ.లు ,యువజన సంఘాలు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ గ్రామ కార్యదర్శి వెంకట రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు,ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు తోట శ్రీలత, ఉపాధ్యాయులు కానుగంటి రాజమౌళి, శ్యామయ్య, జ్యోత్స్న, శంకరమ్మ, ప్రతిమ, శ్రీనివాస్, , రవీందర్, జ్యోతి, సరోజన, షబానా అజ్మీ, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తాళ్ళపెల్లి సత్యం, ముత్యాల కొమురయ్య,బండి సందీప్,డాక్టర్ పులి పర్శరాములు, ముత్యాల ఓదెలు,కొండాబత్తి రఘు రాములు, చట్ల మొగిలి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంగుల అభిమాని రక్త కణాలు దానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలం మల్కాపూర్‌కి చెందిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అభిమాని గంగాధర చందు రక్త కణాలు దానం చేసారు.తిమ్మాపూర్ మండలం పర్ల పెల్లి గ్రామానికి చెందిన న్యాలం వినోద్ కి నగరంలో దీపిక హాస్పిటల్ లో తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా రక్త కణాలు ఐదు వేలకు పడిపోవడంతో బి. పాస్టివ్ రక్త కణాలు కావాల్సి ఉండగా గంగాధర చందును సంప్రదించగా అతను వెళ్లి రక్త కణాలు దానం చేయడం జరిగింది.

## బండిసంజయ్‌ని ఎంపిగా గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదములు

**– బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ.**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల తొమ్మిది ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిజేశారు.అజయ్ వర్మ గురువారం కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసినా బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ కేంద్ర మంత్రి పదవి కరీంనగర్ కు రావాలని ఆశభావం వ్యక్తం చేసారు. బిజెపిని గడపగడపకు గ్రామ గ్రామానికి తీసుకు వెళ్లినటువంటి యువశక్తి తెలంగాణ చత్రపతి శివాజీ లాగా హిందూ ధర్మం కోసం హిందువులను ఏకం చేస్తూ హిందువులను ఓటు బ్యాంకు గా మారుస్తూ తన కంటూ ఒక ప్రత్యేకతను తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకున్నటువంటి వ్యక్తి బండి సంజయ్, అని తెలిపారు

## పిల్లలకు చేస్ బోర్డు లు పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశాంత్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీజ సహకారంతో కూలి పని చేసుకునే ప్రాంతాల వారికి చెందిన వారికి అన్న ప్రసాద వితరణ, వారి యొక్క పిల్లలకి చెస్ బోర్డ్స్ కిడ్డీ బ్యాంకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ ,రూప, అనురూప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా విద్యాధికారి

**సూర్య, వీణవంక**



అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి లో భాగంగా వీణవంక మండలంలోని ఎంపియూపీఎస్ రెడ్డిపల్లి, ఎంపియూపీఎస్ హిమ్మత్ నగర్, ఎంపియూపీఎస్ కిష్టంపేట పాఠశాలలను జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు గురువారం సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ఘన్మకుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్, కుమార్ చారి, అసిస్టెంట్ ఇంజనీర్ మీస రమేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి, వివో ప్రెసిడెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలు

**సూర్య శంకరపట్నం**



మానకొండూరు నియోజకవర్గ స్థానిక ముద్దుబిడ్డ జన్మదినం వేడుకలు శంకరపట్నం మండలం అంబేద్కర్ విగ్రహ చౌరస్తా ప్రాంతంలో మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలను గురువారం,దళిత సంఘాల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు మండల దళిత సంఘాల నాయకులు తెలిపారు.ఈ వేడుకల్లో బొజ్జ రవి, దాసరపు భద్రయ్య, కనకం శంకర్, ఓదెల రాజయ్య, శనిగరపు ఐలయ్య, కొండ్ర రాజయ్య, సాగర్, నేలవేణి బిక్షపతి, నేలవేణి సంజీవ్, కనకం సూరయ్య, రాజయ్య కనకం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కాంగ్రెస్ వైపే

**– టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ వైపున్పటికీ ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపు ఉన్నారన్న విషయం పార్లమెంట్ ఎన్నికలు నిరూపించాయని టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి విజయం సాధించారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బట్టి ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారన్న విషయం అర్థం కాని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అసంబద్ధ పోస్టులు పెట్టిస్తున్నాడని అన్నారు. ప్రణవ్ బాబు స్వగ్రామం సింగాపూర్ లో తక్కువ ఓట్లు వచ్చాయని చెబుతున్న టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వగ్రామమైన వీణవంకలో గత ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల లో తక్కువ ఓట్లు వచ్చిన విషయం మరిచారా అని అన్నారు. బిజెపి రాముని పేరుతో ఓట్లు అడిగి ప్రజల్లో మతవిశ్వాసాలను రెచ్చగొట్టి ఓట్లు పొందిందని అన్నారు. అభివృద్ధి గురించి చెప్పాల్సిన అధికార పార్టీ అభివృద్ధి చేయకపోవడం వల్లనే దేవుని పేరుతో అక్షింతలు పంచి ప్రజల్లో సెంటిమెంట్ ను పెంచిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాదాసీదాగా ప్రచారం చేసిందని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాత్రం తన ఇంటికి మాజీ సీఎం కేసీఆర్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తీసుకొని వచ్చారని, ఆ ఓట్లు కేవలం వారు వచ్చిన%శీ%దుకు మాత్రమే వచ్చాయి... కానీ కౌశిక్ రెడ్డి వల్ల మాత్రం కాదని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా ప్రవర్తించాల్సిన కౌశిక్ రెడ్డి కేవలం వీణవంక సర్పంచ్ స్థాయిలో ప్రవర్తించడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టడం వల్ల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తున్నామని అన్నారు. కౌశిక్ రెడ్డి వల్ల చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడతారు తప్ప ప్రణవ్ బాబు లాంటి సౌమ్యుడు వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొల్లూరు కిరణ్, ఆలేటి సుశీల, యేముల పుష్పలత, సుంకరి రమేష్, రవీందర్, ఎర్ర రమేష్, మహేశ్వరి, అఫ్సర్, రామరావు, సుంకరి రమేష్, కుర్ర శ్రీనివాస్, వినోద్, నరసింగం, సూర్య, అనిల్, దిక్షిత్, సతీష్ రెడ్డి, లింగారావు, సదానందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామానికి చెందిన ఆరేపల్లి మోహన్ ప్రియ శిష్యుడు అల్లాడి రఘునాథరావు అలియాస్ చంటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రఘునాథరావు మాట్లాడుతూ ఆరేపల్లి మోహన్ సర్పంచ్ స్థాయి నుండి జిల్లా పరిషత్ చైర్మన్ ఎమ్మెల్యే విప్‌గా పని చేసిన అనుభవం ఉన్న గొప్ప వ్యక్తి మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా పేరుపొందిన ఆరేపల్లి మోహన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. అరెపల్లి మోహన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి చుక్కలు చూపించిన రాహుల్ గాంధీ

**సూర్య తిమ్మాపూర్**



ఇటీవల జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి రాహుల్ గాంధీ చుక్కలు చూపించారని మన్నెంపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆయన మాట్లాడుతూ మోడీ చేసింది ఏం లేదని విదేశాలు తిరగడం తప్ప, బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర పాదయాత్ర చేయడం జరిగిందని అన్నారు .పేదల కష్టాలను తెలుసుకొని రైతుల బాధలను తెలుసుకొని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని ప్రజలు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు నమ్మకంగా ఆదరించారని ఎనిమిది పార్లమెంటు స్థానాలు కైవాసం చేసుకోవడం జరిగిందని అన్నారు .దేశంలో ఇండియా కూటమి 234 సీట్లు గెలుచుకోవడం జరిగిందని. ప్రజలు గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, స్థానిక ఎన్నికలలో తెలంగాణలో అన్ని సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా కార్యకర్తలు కలిసికట్టుగా గెలిపించాలని కోరారు.

## సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పు బీజేపీకి చెంపపెట్టు

**– సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**

**సూర్య కరీంనగర్ టౌన్**



దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు బీజేపీ ఒంటెద్దు పోకడలకి తగిన గుణపాఠం చెప్పారని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు.ఈ ఎన్నికల్లో ఒంటరిగానే 400 సీట్లు సాధిస్తామని తద్వారా రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లను సవరిస్తామని పగటి కలలు కన్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఒక ప్రకటనలో తెలిపారు. మతం పేరుతో, అయోధ్య రాముని పేరుతో తలంబ్రాలు పంచి, ఓట్లు దండుకుందామని ఆశపడ్డ బిజెపికి ప్రజలు చైతన్యంతో తీర్పు ఇచ్చారని, దేవుని పేరుతో ఓట్లు పడవని అయోధ్యలోనే బిజెపిని ఓడించి నిరూపించారని అన్నారు. గత 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో 303 సీట్లు సాధించిన బిజెపి నేడు 241 కి పరిమితమైందని, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిని ఆదరించి ఎక్కువ సీట్లు ఇచ్చారని దీని మూలంగా దేశంలో బలమైన ప్రతిపక్షం ఉంటుందని, బలమైన ప్రతిపక్షం ఉండడం మూలంగా ప్రజలకు అనేక ఉపయోగం జరుగుతుందని అన్నారు. స్వతహాగా ఒంటెద్దు పోకడలతో ప్రజలకు వ్యతిరేకమైన ఏ చట్టాలను చేయలేరని అన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు


**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు బుర్ర యశ్వంత్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరుకుల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాశిపాక రాకేష్, బుర్ర బాబు గౌడ్,యూత్ కాంగ్రెస్ విలేజ్ ప్రెసిడెంట్ బుర్ర పవన్ కళ్యాణ్ మాజీ సర్పంచ్ జువ్వడి మారుతీ రావు, కాశిపాక రమేష్, కాశిపాక భాస్కర్, మురారి, శుభం, అరవింద్, అనిల్, అజేయ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపురం మండలం మహాత్మ గాంధీ నగర్ గ్రామానికి చెందిన గునుకుల వెంకటరమణ(66) అనే వ్యక్తి బుధవారం రాత్రి అతని సొంత ఆటోలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నామని ఎల్ఎండి ఎస్ఐ చేరాలు తెలిపారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తగు సూచనలు పాటించాలి

### - కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

**3 సూర్య జగిత్యాల**

గ్రూప్ %-% 1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తగు సూచనలు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-%×% సేవల దరఖాస్తుదారులకు ఈ నెల 9 ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. పరీక్షా కేంద్రం గేట్ ఉదయం 10 గంటలకు మూసివేయ బడుతుందని, ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి ప్రవేశిం చడానికి అనుమతించబడరన్నారు. అభ్యర్థులు కమిషన్ వెబ్సైట్ https://www.tspsc.gov.in నుండి పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, మ్యాథమేటికల్ టేబుల్‌లు, లాగ్ బుక్‌లు, లాగ్ టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్‌బ్యాగులు, జోలాలు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు, వంటివి తీసుకురాకూడదన్నారు. ఆభరణాలు లేదా ఏదైనా ఇతర గాడ్జెట్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, లేదా రికార్డింగ్ సాధనాలు వారి శరీరం లేదా పాకెట్‌లపై కట్టబడి ఉంటాయి. దానిని కలిగి ఉండటం వలన పరీక్షల అభ్యర్థిత్వం చెల్లుబాటు కాకుండా పోతుంది.



అభ్యర్థులు బూట్లు ధరించకుండా చెప్పులు మాత్రమే ధరించాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు రావద్దని, పరీక్ష హాలు నుండి బయలుదేరే ముందు, అభ్యర్థి ఓ ఎం ఆర్ జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందజేయాలన్నారు. అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష హాల్‌లో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌ల ద్వారా అభ్యర్థుల బయోమెట్రిక్‌లను క్యాప్చర్ చేయడం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా తన బయోమెట్రిక్‌లను క్యాప్చర్ చేసే వరకు అభ్యర్థులెవరూ పరీక్ష హాల్ నుండి బయటకు వెళ్లకూడదన్నారు. ఎవరైనా అభ్యర్థి తన బయోమెట్రిక్‌లను ఇవ్వకపోతే జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు. అభ్యర్థులు తమ వేళ్లపై బయోమెట్రిక్‌ల రికార్డింగ్‌కు ఆటంకం కలిగించే మెహెందీ, తాత్కాలిక టాటూలు లేదా ఏదైనా అబ్రక్టివ్ మెటీరియల్-కవర్‌లను కలిగి ఉండకూడదని సూచించారు. అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్, స్టోరేజీ సౌకర్యాన్ని అందించదని అభ్యర్థి గమనించాలన్నారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుందని, అభ్యర్థులు పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ నుండి సమయాన్ని కూడా తెలుసుకోవచ్చన్నారు.అభ్యర్థులు లొకేషన్‌ను నిర్ధారించుకోవడానికి, చివరి నిమిషంలో గందరగోళాన్ని నివారించడానికి పరీక్షకు కనీసం ఒక రోజు ముందు పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే ముందు కమిషన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న హాల్ టికెట్, ఆన్సర్ షీట్ లోని సూచనలకు చదవాలని సూచించారు. తద్వారా వారి అభ్యర్థిత్వం తిరస్కరణ, చెల్లుబాటు కాకుండా ఉంటుందని కలెక్టర్ వివరించారు.

## గుడిసెపై విరిగి పట్ట తాటి చెట్టు

### - తృటిలో తప్పిన ప్రమాదం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోట గ్రామంలో దండే రఘు అనే వ్యక్తి గుడిసె పై గురువారం వీచిన ఈదురు గాలులు, వర్షానికి తాటి చెట్టు విరిగి పడింది. ఈ ప్రమాదంలో ఇంటి బాత్రూమ్ గోడ కూలింది, బాత్రూమ్ తలుపు ఊడి పడింది. రేకులతో ఉన్న ఇంటి పై కప్పు కూడా దెబ్బ తిన్నది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్టయ్యిందని స్థానికులు తెలిపారు. తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య మల్లాపూర్**



అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రాఘవపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. రాఘవపేట్ గ్రామానికి చెందిన అలకుంట ప్రవీణ్(19) గత ఆరు నెల్ల కింద దుబాయ్ నుండి ఇంటికి వచ్చి చేయడానికి పని లేక ఖాళీగా ఉన్నాడు. ఈ క్రమంలో అప్పులు కట్టలేని పరిస్థితిలో మద్యానికి బానిసై మానసిక ఆవేదనతో బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మరణించాడని మృతుడి తండ్రి అలకుంట రాజలింగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## ఫలితాల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**

పార్లమెంటు ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడగా కోరుట్ల సెగ్మెంట్ ఫలితాలపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని జువ్వడి భవన్ లో కోరుట్ల మండల స్థాయి కార్యకర్తలు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీలో వివిధ హెూదాలోఉన్న నాయకులతోనిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లా డుతూ గత శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గం లో పోటీ చేసిన ధర్మపురి అరవింద్ ఆ ఎన్నికలలో తాను డబ్బులు పంపిణీ చేయక ఓడిపో యానని ఎన్నికల అనంతరం ప్రకటించారని మరి ఈరోజు ఎన్ని డబ్బులు పంపిణీ చేసి గెలిచాడు అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కోరుట్ల శాసన సభ్యుడు ఆరు మాసాల కింద ఎన్నికై ఈరోజు నియోజకవర్గంలో తన పార్టీని మూడవ స్థానానికి దిగజార్చుకున్నాడని బిజెపితో టిఆర్ఎస్ పార్టీ కుదుర్చుకున్న చీకటి ఒప్పందంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ బిజెపికి ఓట్లు వేయించి ధర్మపురి అరవింద్ గెలుపుకు కారణమయ్యారని అన్నారు . జీవన్ రెడ్డిలాంటి మంచి నాయకుడు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైతే నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందుతుంది అని తాము భావించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని మునుముందు మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను ప్రభుత్వం అమలు చేస్తుందని కార్యకర్తలు ఈ అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి , జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్ ,కేడీసీసీ మాజీ డైరెక్టర్ నాగనూరి గంగాధర్ గౌడ్ ,ఏఎంసీ మాజీ డైరెక్టర్ రామచంద్ర రావు ,మాజీ సర్పంచులు నరసయ్య ,రమేష్,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదిక్ , మాజీ ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, ధనని లక్ష్మణ్ ,మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీలోని వివిధ హెూదాలలో ఉన్న నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులను చేర్పించండి

### - ఎంపిడిఓ శంకర్ నాయక్

**సూర్య - కథలాపూర్**



నాణ్యమైన ఉచిత విద్యను అంది స్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని ఎంపి డిఓ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాద్యాయులు బడి బాటలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్, తెలుగు విద్యతో పాటు, ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన సదుపాయం ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల**

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యా అధికారి కార్యాలయంలో డిఈవో జగన్ మోహన్ రెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అక్రమ్ మాటా డుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలన్నారు. పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ విక్రయిస్తున్న కొన్ని పాఠశాలలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అగ్నిమాపక భద్రత లేని కొన్ని పాఠశాలల్లో అత్యవసర, మార్గదర్శకాల ప్రకారం సరైన మౌలిక సదుపాయాలు, ఇష్టనుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు కనీసం ఫీజుల బోర్డు ఎక్కడ ఏర్పాటు చేయడం లేదు పిల్లలకు ప్లే గ్రౌండ్, పి.ఇ.టీ.లు లైబ్రరీ లు కూడా లేరని ఆరోపిం చారు. విద్యాశాఖ పట్టించుకోకపోయినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం అధికారులు వ్యవహరిస్తే ఏఐఎస్ఎఫ్ ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసుకుని దశలవారీగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వ విద్యను కాపాడి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, అధ్యక్షులు సమీర్, పట్టణ అధ్యక్షులు శివ సాయి రెడ్డి, నాయకులు విజయ్, అనిల్ కుమార్, రాహుల్, నాగరాజు, రామస్వామి, నాయకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తో ఆత్మ విశ్వాసం ఆత్మ స్థైర్యం పెంపొందుతాయి

### - జగిత్యాల సెషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జి. నీలిమ

**సూర్య జగిత్యాల**

కరాటే తో ఆత్మ విశ్వాసం, ఆత్మ స్థైర్యం పెంపొందుతాయని జగిత్యాల సేషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జి నీలిమ అన్నారు. జగిత్యాల పట్టణం లోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం వేసవి శిక్షణ శిభిరం లో కరాటే శిక్షణ పొందిన విద్యార్థిని, విద్యార్థులకు కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ సర్టిఫికెట్స్ ల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల సెషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి జి. నీలిమ హాజరై చీఫ్ ఎగ్జామినర్ ఎం. లింగయ్య తో కలిసి విద్యార్థులకు బెల్టు లు %ఒ% సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు.ఈ సందర్భంగా జడ్జి నీలిమ మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో విద్యార్థిని, విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా ఆత్మ రక్షణ విద్యా అయిన కరాటే నేర్చుకోవటం సంతోషాదయాకమన్నారు. కరాటే అనేది ఆత్మ రక్షణ విద్య అని ఇది నేర్చుకోవటం ద్వారా మిమ్మల్ని మీరు రక్షించు కోవటమే కాకుండా ఇతరులను రక్షించే విదంగా తయారవ్వాలన్నారు. అలాగే ప్రస్తుతం సమాజంలో చిన్న పిల్లలపై, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్, అనంతుల కాంతారావు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల కేంద్రమైన శ్రీరాంపూర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,సభ్యులు, అంగన్వాడి వర్కర్స్ తో కలిసి కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి విద్యార్థులను చేర్పించాలని పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కూరపాటి సత్య ప్రకాష్ రావు ముద్రించిన





కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. పాఠశాలలో ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు,ఐఎఫ్పి బోర్డ్ ల ద్వారా విద్యా బోధన,ఉచిత పాఠ్య,నోట్ పుస్తకాలు మరియు యూనిఫారాలు అందజేసి, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు అందిస్తున్నామని విద్యార్థుల సర్వతో ముఖా వృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, సభ్యులు,ఉపాధ్యాయ బృందం కే వెంకటేష్,కే సత్య ప్రకాష్ రావు,బి వెంకటస్వామి, పి జోష్న,ఎం శ్రీనివాస్,డి రవికుమార్,కే. వెంకటస్వామి, బి పురుషోత్తం, సిహెచ్ ఏసు,ఈ శ్రీనివాస్ అంగన్వాడి టీచర్లు,రజిత, సునీత మరియు పరిచారకులు అజ్మత్బి,సారయ్యలు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదం వల్లే మళ్ళీ కేంద్రంలో మూడో సారి బిజెపికి అధికారం

**– బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**సూర్య మంథని**



దేశ ప్రజల ఆశీర్వాదం వల్లే మళ్లీ కేం ద్రంలో మూడోసారి బిజెపికి అధికారం వచ్చిందని బిజెపి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బీజేపీ పార్టీ ఆఫీస్ లో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి గారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదం తో, ఎన్ డి ఏ కూటమి మూడోసారి అధికారం లోకి వస్తుందిని, నరేంద్ర మోదీ గారు మళ్ళీ ప్రధాని గా ఎన్నిక కావడం శుభ సూచికంగా, మరింత బాధ్యతగా దేశాన్ని అభివృద్ధి చేస్తామని, తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ పార్టీ సత్తా చాటి, కాంగ్రెస్ కి రాష్ట్రం లో గట్టి పోటీ ఇచ్చే పార్టీ బీజేపీ నే అని మరోసారి ప్రజలు గ్రహించి 8 సీట్లు ఇచ్చారని, అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే బిజెపి పార్టీ రాష్ట్రంలో మరింత పుంజుకుందని, దేశంలో రాజకీయాలు చేస్తానని, విర్రవీగిన కెసిఆర్, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఉనికి లేకుండా పోయి, ఒక సిటు కూడా రాకుండా కొట్టుకొని పోయిందని,రానున్న రోజుల్లో బీజేపీ రాష్ట్రం లో కూడా అధికారం లోకి వస్తుందనడానికి పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనమని , పెద్దపెల్లి పార్లమెంట్లో కూడా బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీని ఇచ్చిందని, కాంగ్రెస్ జుట హామీలు ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరనీ అన్నారు. మూడోసారి ప్రధాని కాబోతున్న నరేంద్ర మోదీ గారికి, రాష్టం లో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులకు ప్రతి ఒకరికి శుభాకాంక్షలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్, ఫిలిమ్ సెన్సర్ బోర్డు మెంబెర్ బోగోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, కోరబోయిన మల్లికార్జున్, శ్రీరామోజు లక్ష్మణ్, ఆకుల అరుణ్, సామల అశోక్, ఓజ్జల మురళి కృష్ణ, సువర్ణ మురళి కృష్ణ, ఓడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోవధశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-కలెక్టరుకు హిందువాహిని వినతి**

**సూర్య పెద్దపల్లి టౌన్**

జిల్లాలో అనుమతి లేకుండా కొనసాగుతున్న గోవధశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందువాహిని జిల్లా సహసంయోజక్ ఉయ్యంకార్ సాయి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరు కార్యాలయంలో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ, ఈ నెల 17న బక్రీద్ నేపథ్యంలో పెద్ద ఎత్తున గోవులను వధించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కోట్లాది మంది హిందువులు ఆరాధ్య దైవంగా భావించే గోమాతను కొంతమంది వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా వధిస్తున్నారని ఆరోపించారు. గోవులను తరలించే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఏడాది లాగే గోవధ నిషేద చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గోవధ చేయడం చట్ట విరుద్ధమని అలాంటి వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో నగర అధ్యక్షుడు పూసాల శ్యాం, ప్రధాన కార్యదర్శి వెంకట్ సాయి, నాయకులు రాకేష్, వెంకటేష్, క్రాంతి, నరేష్, తదితరులు ఉన్నారు.

## హెూటళ్లు తనిఖీ....

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పట్టణంలోని పలు హెూటళ్లపై మున్సి పల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వ ర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిలువ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీనపరచుకొని వాటిని మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఖననం చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట పెద్దపల్లి పట్టణ హెూటల్ యజమాను లు మీ వద్దకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని విక్రయించాలని నిల్వఉంచిన ఆహారాన్ని విక్రయించినట్లయితే పట్టణ ప్రజలు అనారోగ్యం బారిన పడటం జరుగుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్క యజమాని తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు లేనియెడల అట్టి హెూటళ్లపై శాకపరమైన చర్యలు తీసుకోబడతాయని జరిమాణాలు విధించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంపత్,జూనియర్ అసిస్టెంట్లు .రమాకాంత్,పి.అనిల్ కుమార్,వార్డ్ ఆఫీసర్ లక్ష్మి నర్సయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా పెద్దపల్లి లోని అమర్ నగర్, ప్రగతినగర్ పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఇంటి లోని బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాల లో చేర్చుకోవడంతో పాటు బడిబాట తో పాటు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత ను వివరిస్తూ తల్లి దండ్రుల చే ప్రతిజ్ఞ' చేయించారు.ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మంజులత, రమాదేవి, సీఆర్పీ బాలసాని వెంకటేశం, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**బోజన్నపేట లో....**

మండలం లోని బోజన్నపేట లోని ప్రతిఇంటి లోని బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాల లో చేర్చుకోవడం తో పాటు బడిబాట తో పాటు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత ను వివరిస్తూ తల్లి దండ్రుల చే ప్రతిజ్ఞ' చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుదర్శన్ ఎంపిటిసి మేకల రాజేశ్వరి శీనివాస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పిల్లల తల్లి దండ్రులు వేలాది రూపాయల డబ్బులు వృధా చేసుకోకుండా తమ పిల్లల్ని ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలోనే చదివించాలని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. గురువారం ఆయన టీచర్లు విజయలక్ష్మి, సమత, భారతిలతో కలిసి బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లల ఇండ్లను సందర్శించారు. బడీడు పిల్లల ఇండ్లకు వెళ్లి వారు ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులు**

**సూర్య పెద్దపల్లి టౌన్**



ఏళ్ల క్రితమే పూర్తయిన డబుల్ డెడ్ రూమ్ ఇండ్లను కేటాయించక పోవడం తో చాలా మంది పేదలకు ఎదురు చూపులు తప్పడంలేదు. వీటిని నిర్మించి చాలా కాలం అవుతుండడంతో నిర్వహణ లేక వర్షాలకు గోడలు, స్లాబులు చెడిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం పూర్తయిన ఇళ్ళల్లో ఆకతాయిల చేతుల్లో కిటికీల అద్దాలు, మరి కొన్ని చోట్ల తలుపులు సైతం ధ్వంసమవుతున్నాయని పలువురు వాపోతున్నారు. అప్పటి తెలంగాణ ప్రభుత్వం అప్పుడు, ఇప్పుడు అంటూ ఊరిస్తూ వీటిని అటు తిరిగి ఇటు తిరిగి అసెంబ్లి ఎన్నికల సమయం రావటంతో పేదవారి ఇండ్ల కళ నెరవేరలేదు. ఇంతలో ప్రభుత్వం మారింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి ఇండ్లు ఇస్తామని ప్రకటించారు. కానీ మూడు నెలల్లోనే పార్లమెంటు ఎన్నికల కోడ్ రావడంతో మళ్లీ డబల్ ఇండ్ల కళ నీరుగారింది. ఈనెల నాలుగున పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడిన విషయం విధితమే. ఎన్నికల కోడ్ ముగియడంతో సొంతిళ్లంటూ లేకుండా ఇంకెన్నాళ్ళు కిరాయి ఇండ్లల్లో ఉండాలని, నెలనెలా వేలకు వేలు కిరాయిలు ఎట్లా కట్టాలని పలువురు పేదలు పెద్దపల్లి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితులు తరలివచ్చారు.

## మండలంలో బిజెపి పార్టీకి మెజార్టీ ఇచ్చిన ఓటర్లకు కృతజ్ఞతలు

**సూర్య జూలపల్లి**

గత నెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉండాలని కోరుతూ పార్టీలకతీతంగా కమలం గుర్తుకు ఓటు వేసి మండలంలో అత్యధిక మెజారిటీ ఇచ్చిన ప్రజలకు బిజెపి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్నికల్లో మండలంలోని ఆయా గ్రామాల శక్తి కేంద్రాల ఇన్చార్జులు,బూత్ కమిటీల ఇన్చార్జులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అధికార కాంగ్రెస్ పార్టీని రెండవ స్థానంలో, బిఆర్ఎస్ పార్టీని మూడవ స్థానంలోకి నెట్టి బిజెపిని మొదటి స్థానంలో నిలిపిన ప్రజలందరికీ మరోసారి ధన్యవాదాలు బిజెపి శ్రేణులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి భూసారపు రవీందర్ గౌడ్ బొప్పనపెల్లి, మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ సంపత్, ఉపాధ్యక్షుడు పొన్నం వెంకటేష్ గౌడ్,మోర్చా మండల అధ్యక్షుడు సంగెమ్ వేణుగోపాల్, శక్తి కేంద్ర ఇంచార్జ్, బూత్ అధ్యక్షులు ఆవుల రాజు కొమ్మ మహేందర్ సింగిరెడ్డి మహిపాల్ పాల్గొన్నారు

## లేబర్ కార్డు లేని కార్మికులకు తక్షణమే కార్డ్స్ తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



లేబర్ కార్డు లేని కార్మికులకు తక్షణమే కార్డ్స్ తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఐలాపురం బ్రహ్మాచారి ఆధ్వర్యంలో గురువారం కార్పెంటర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్పెంటర్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. బిల్డర్స్ ఇతర రాష్ట్రాల కెళ్ళి తీసుకువచ్చిన కార్పెంటర్ల వల్ల మాకు ఉపాధి లేక కొట్టుమిట్టాడుతున్నామన్నారు. పుట్టి పెరిగిన ఊరిలో పని లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లేబర్ కార్డు లేని కార్మికులకు తక్షణమే కార్డ్స్ తీసుకోవాలన్నారు. కార్డు వల్ల వచ్చే సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ మండల అధ్యక్షుడు లక్కేపురం శ్రీనివాస్, సదానందం, భాస్కర్, శ్రీనివాస్ శివమణి, నరేంద్ర చారి, రమేష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కట్టింది రూ.వేలల్లో.. తోడింది రూ.కోట్లలో...





**-ముర్ మూర్‌లో భారీ మట్టి కుంభకోణం**

**-'మామూలు'గా తీసుకుంటున్న అధికారులు**

సూర్య, గోదావరిఖని

చెరువంటే నీళ్లనుకుంటాం. చేపలు కూడా పెంచ వచ్చు అనుకుంటాం. కానీ ఇవాళ అక్రమార్కుల కు, దోపిడీదార్లకు చెరువు మట్టి కూడా ఓ కాసుల పంట గా మారింది. ఇసుక, కొండలు... చివరకు చెరువులో మట్టి కూడా ఇక్కడి కొంతమంది ప్రజాప్రతినిధులకు ఆదాయం ఇచ్చే కాసుల పంటగా మారిందనే చెప్పుకోవచ్చు. చెరువులో పూడిక వల్ల నీటి నిల్వలు తగ్గుతాయి. దీంతో అప్పుడప్పుడు మట్టిని తొలగిస్తారు. మైనర్ ఇరిగేష న్ చెరువుల్లో సిల్ట్ తీస్తే ఆ మట్టితో చెరువుచుట్టూ గట్టు పటిష్టం చేయాలి. గట్టు బాగా ఉంటే రైతుల వ్యవసాయ భూములు పల్లగా ఉంటే, వాటిని మెరక చేసుకోవడానికి ఉపయోగించుకోవచ్చు. కానీ ఇవాళ రామగుండం నియోజకవర్గంలోని పలు చెరువులు అక్రమార్కులు, దోపిడీదారులు దోచుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వివరాల్లోకి వెళితే ఇక్కడి అంతర్గాం మండలం ముర్ మూర్ గ్రామ శివారులోని 383 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమితో పాటు చెరువులోని మట్టిని తీసుకునేందుకు కొంతమంది బ్రిక్ ఇండస్ట్రీస్ వారికి ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. ఇక్కడ వరకు బాగానే ఉంది అసలు కథ ఇప్పుడు మొదలవుతుంది. అనుమతులు పొందిన అతి తక్కువ మెట్రిక్ టన్నుల కు గాను సంబంధిత బ్రిక్ ఇండస్ట్రీస్ వారు రాయల్టీ క్రింద ప్రభుత్వానికి చెల్లించేది రూ.వేలల్లో ఉండగా.. తోడుకున్నది మాత్రం రూ.కోట్ల రూపాయల విలువచేసే మట్టి అనేది ప్రత్యక్షంగా చూసిన వారికి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వాస్తవంగా చెరువు నుండి మట్టిని తీసే సమయంలో తీసిన మట్టిని సంబంధిత బ్రిక్స్ ఇండస్ట్రీస్ వారు వారికి సంబంధించిన ఇండస్ట్రీకి ఆ మట్టిని తరలించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం ముర్ మూర్ చెరువు సమీపంలో మట్టిని కుప్పలుగా పోయడం చూస్తుంటే, అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడ ఉన్న మట్టి కుప్పలను పరిశీలిస్తే కోట్ల రూపాయల విలువచేసే మట్టిని డంప్ చేశారనేది చూసినవారు ఎవరైనా చెబుతారు. మట్టి తీసే సమయంలో కూడా సంబంధిత ఇండస్ట్రీస్ వారువాల్టా చట్టానికి తూట్లు పొడివడమే కాకుండా, భారీ అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాలపై సంబంధిత ఇరిగేషన్ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అధికారులు అందుబాటులోకి రాకపోవడంతో పాటు, అసలు ఎంత మట్టి తీసుకునేందుకు అనుమతులు ఇచ్చారు, ఎంత మట్టిని తీశారు అనేదానిపై అధికారుల వద్ద స్పష్టమైన లెక్కలు లేకపోవడం కొసమెరుపు.

## పిడుగుపాటుతో బర్రె మృతి

సూర్య, వీణవంక

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట ఈశ్వరమ్మకు చెందిన బర్రె పిడుగుపాటుకు గురువారం సాయంత్రం మృతి చెందింది. వివరాల ప్రకారం.. ఈశ్వరమ్మ ఇటీవల గేదెను సుమారు రూ.50 వేలతో కొనుగోలు చేసింది. కాగా గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈదురు గాలులతో పాటు ఇంటి సమీపంలో చెట్టుకు కట్టేసిన బర్రె పై పిడుగు పడింది. దీంతో బర్రె అక్కడికక్కడే మృతి చెందింది. బర్రె మృతితో బాధిత కుటుంబ రోదనలు మిన్నంటాయి.

## ఈదురుగాలులతో కూలిన ఇంటి పై కప్పు

సూర్య, వీణవంక

గురువారం భారీ ఈదురు గాలులతో ఇంటి పై కప్పు కూలిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన దూడపక రవి ఇంటి పై ఉన్న పై కప్పు వాతావరణ మార్పుల వల్ల భారీ ఈదురు గాలులు, వర్షంతో కూలింది. సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయల (1,50,000) నష్టం జరిగిందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## 60 కిలోల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాల్పూర్ క్రాస్ రోడ్ దుర్శేడ్ గ్రామం వద్ద కరీంనగర్ టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, రూరల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం కోయవారిపాలెం గ్రామానికి చెందిన, ప్రస్తుతం మంచిర్యాల జిల్లా వారం గ్రామంలో నివాసం ఉంటున్న చందు నాగేశ్వరరావు అనే వ్యక్తి నుండి లక్షల ఇరువై వేల రూపాయల విలువ చేసే 60 కేజీల నకిలీ పత్తి విత్తనాలను గుర్తించారు. గుర్తించిన నకిలీ విత్తనాలను స్వాధీనపర్చుకోవడమే గాక నిందితుడు పై ఐపీసీ సెక్షన్ 420, 3(1) ఆఫ్ సీడ్స్ యాక్ట్, సెక్షన్ 8 మరియు 15(1) ఆఫ్ సీడ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని రూరల్ ఇన్స్పెక్టర్ ఎ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ తనిఖీల్లో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రవీందర్, కరీంనగర్ రూరల్ ఎస్సై శేఖర్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలు

సూర్య మానకొండూర్

మానకొండూరు మండల కేంద్రంలో మాజీ విప్ ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకలు ఆరెపల్లి మోహన్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మానకొండూరు మాజీ ఎమ్మెల్యే మోహన్ తో తన అభిమానులు భారీ కేక్ కోయించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ తనపై ఉన్న ప్రేమ, అభిమానానికి ఇంత మంది యువకులు, వచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మానకొండూరు నియోజవర్గానికి ఎమ్మెల్యేగా, జడ్పిటిసి చైర్మన్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని,రానున్న రోజుల్లో మానకొండూరు నియోజకవర్గంనికి అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఆరేపల్లి మోహన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఆరెపల్లి మోహన్ అత్యున్నత పదవులను అధిరోహించాలని తన అభిమానులు ఆకాంక్షించారు. మండల స్థాయి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత కు అండగా ప్రభుత్వం

సూర్య జగిత్యాల



ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, ఆదయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళ సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో మహిళ సంఘాలచే తయారు అవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏక రూప దుస్తుల తాయరి కేంద్రాన్ని వారు పరిశీలించారు.అక్కడ మహిళలు దుస్తులు ఎలా కుడుతున్నారు,వారి అనుభవాలు,పని తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సంఘాల అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు గా నియమించడం, తద్వారా నాణ్యమైన విద్య ప్రమాణాలు మెరుగు పరచడం, వారి ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించడం అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మహిళ సంఘాల ద్వారా ఏకారుప దుస్తుల తయారీ ని కూడా ఇచ్చి వారికి ఉపాది కల్పించి మహిళ సాధికారతకు కృషి చేస్తుందన్నారు. ఇప్పటికె జిల్లాలో మహిళా గ్రామ సంఘాల సభ్యులు చక్కటి కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా మహిళ సంఘాల వారికి, సిబ్బందిని,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ని,పలువురు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం. జగన్మోహన్ రావు,జిల్లా విద్యాశాఖ ఆధికారి జగన్మోహన్ రావు,జిల్లా పంచాయితీ శాఖ అధికారి దేవ రాజ్, పి ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రెహమాన్, ఎంపిడివో రమాదేవి, మండల విద్యాధికారి గాయత్రి, తహసీల్దార్ రాం మోహన్, ఎంపివో రవిబాబు,ఏపీఎం వి.గంగాధర్,సి సి. బి.రవీందర్, కమిటీ అధ్యక్షురాళ్ళు కవిత,జ్యోతి, యమున పలువురు మహిళ సంఘ సభ్యులు ఉన్నారు.

## ఇల్లందకుంట జెడ్.పి.హెచ్.ఎస్‌లో బడిబాట కార్యక్రమం

సూర్య, ఇల్లందకుంట



ప్రభుత్వ ఆదేశాను సారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఇల్లంద కుంట జెడ్.పి.హె చ్.ఎస్ లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ అధ్యక్షులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు , గ్రామ యువత, తల్లిదండ్రులు, విద్యార్థులతో పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేసి జూన్ 06, 2024 నుండి జూన్ 19, 2024 వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ షెడ్యూల్ను తయారుచేసి గ్రామంలో ర్యాలీ తీశారు. గ్రామంలోని ప్రతి బడి ఈడు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వలన వారికి నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉచిత యూనిఫామ్ ,ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ,మధ్యాహ్న భోజనం తో పాటు డిజిటల్ ఇంటరాక్టివ్ పానెల్ బోర్డ్, డిజిటల్ తరగతి గదులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం మన పాఠశాలలో ఉన్నాయని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సాంబయ్య, ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే సత్యం, ఎం. సమిరెడ్డి, కె. మల్లయ్య, జి. అన్నపూర్ణ, శ్రీదేవి , కె. నాగ రాజు, బి. మారుతి, కే, శంకర్, పి రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కే. గోపి, ఎస్ . సంపత్, వీరస్వామిలు పాల్గొన్నారు.

## లేబర్ కార్డుతో కార్మికులు లబ్ధి పొందాలి

**- లేబర్ ఆఫీసర్ చందన**

సూర్య, హుజురాబాద్



కార్మికుల ప్రయోజనం కోసం ప్రభుత్వం రూపొందించిన లేబర్ కార్డును ప్రతి కార్మికుడు పొందాలని, దానితో లబ్ధి పొందాలని హుజురాబాద్ సహాయ కార్మిక శాఖ అధికారిణి చందన అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అర్హులైన ప్రతి కార్మికులు లేబర్ కార్డు తీసుకోవాలని అన్నారు. కొత్త కార్డు తీసుకునే కార్మికుడు దళారుల వద్దకు వెళ్లకుండా కార్యాలయానికి వచ్చి స్వయంగా దరఖాస్తు తీసుకుని ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్డు కలిగిన కార్మికులకు యాక్సిడెంట్, డెత్ క్లైములు, సహజ మరణము క్లైములు, పెళ్లి కానుక, మేటర్నిటీ సహాయము కొరకు స్వయంగా కార్యాలయం కు వచ్చి దరఖాస్తు అందజేసి రిజిస్టర్ లో సంతకం చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తుకు కార్యాలయం వారు రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. లేబర్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడు ఐదు సంవత్సరంలోకొకసారి దానిని రెన్యువల్ చేసుకోవాలని, లేని పక్షంలో క్లైములు తీసుకోవడానికి అనర్హులవుతారని ఆమె అన్నారు. ప్రతి కార్మికుడు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు కార్డును సరిచూసుకోవాలని, ఎలాంటి సందేహాలు ఉన్న స్వయంగా లేబర్ ఆఫీసర్ కార్యాలయానికి వచ్చి తెలుసుకోవాలని ఆమె సూచించారు.

## అక్రమాలపై చర్యకు అధికారులకు వినతి

సూర్య, హుజురాబాద్



విద్యా సంవత్సరం ప్రారంభంలో కార్పొరేట్ స్కూల్స్, ప్రైవేట్ పాఠశా లలు బుక్ స్టాళ్లు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాల విక్రయంలో అక్రమాలకు పాల్పడతారని, వాటిని అరికట్టాలని కోరుతూ గురువారం హుజురాబాద్ తహశీల్దార్ విజయ్ కుమార్ కు, ఎంఈఓ నరసింహారెడ్డి లకు ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. ఇమ్రాన్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బుక్ స్టాల్ యజమానులు అక్రమంగా అధిక ధరలకు అమ్ముతారని, ఇంతే కాకుండా పాఠశాలలు సైతం విక్రయిస్తారని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలు బుక్ స్టాల్ తో కుమ్మక్కై పిల్లల తల్లిదండ్రుల వద్ద అధిక ధరలు వసూలు చేస్తారని అన్నారు. నిర్దేశించిన రేట్ల కంటే ఎక్కువ కు అమ్ముతూ జీఎస్టి బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వానికి వచ్చే లాభాలను గండికొడుతూ అటు ప్రభుత్వంకు ఇటు నిరుపేద పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తూ వారి గల్లా పెట్టెలను నింపుకుంటున్నారని అన్నారు. తక్షణమే ఈ కమిషన్ దందాలని ఆపాలని, లేనియెడల ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అభిలాష్, శివ పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు,మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి రిమాండ్‌కి తరలింపు

- సిరిగిరి రమేష్ బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలి
- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్

**సూర్య, వేములవాడ**

భూ కబ్జాలు చేస్తూ అక్రమ లేఔట్లు సృష్టించి అమ్మడం,అనుమతి లేకుండా ప్లాట్స్ చేసి అమ్మడం వంటి మోసాలకు పాల్పడుతున్న సిరిగిరి రమేష్ పై గురువారం కేసు నమోదు చేసి,రిమాండ్ కి తరలించినట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణం, చంద్రగిరి గ్రామ పరిధిలోని తెట్టెకుంట కి చెందిన చెన్నమనేని వెంకటేశ్వర్లు దగ్గర సిరిసిల్ల పట్టణానికి చెందిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తి సమారు రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి అతని వృద్ధాప్యాన్ని ఆసరాగా తీసుకొని అసలు ఉనికిలో లేని ప్లాట్లను సృష్టించడమే కాకుండా చెన్నమనేని వెంకటేశ్వర్లు పక్కన ఉన్న చెన్నమనేని జగన్మోహన్ భూమిలోకి అక్రమంగా చొరబడి రోడ్డుగా ఉన్న భూమిని లేఔట్ చేసి అమ్మడం, పర్మిషన్ లేకుండా ప్లాట్స్ చేసి అమాయక ప్రజలకు అమ్మి మోసపురితంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నాడనే పిర్యాదుల మేరకు సిరిగిరి రమేష్ పై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి గురువారం రిమాండ్ కి తరలించినట్లు పట్టణ సి.ఐ తెలిపారు.



ప్రజలకు విజ్ఞప్తి : సిరిగిరి రమేష్ చేతిలో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే సబంధిత పోలీస్ స్టేషన్ల లో పిర్యాదు చేయాలని పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు.

## ఘనంగా జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి..

**సూర్య, బోయినపల్లి**

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్ రావు జన్మదిన వేడుకలు కరీంనగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. రవీందర్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి రాబోయే తరానికి చెట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. జన్మదిన వేడుకలలో బోయినపల్లి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య, వైస్ ఎంపీపీ కొనకటి నాగయ్య, నాయకులు అనుముల భాస్కర్ ,లెంకల సత్యనారాయణ రెడ్డి, కొనుకటి లచ్చిరెడ్డి , చిందం రమేష్ , ముద్దం రవీందర్,నాగుల శ్రీనివాస్ నల్లగొండ అనిల్ కుమార్, పెంతల బాల్ రెడ్డి, గూడ బాలకిషన్ తదితరులు ఉన్నారు.

## ఎంబీబీఎస్ సాధించిన జేమ్స్‌ను అభినందించిన మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన ప్రభుత్వ న్యాయవాది గుడిసె సదానందం తనయుడు గుడిసె జేమ్స్ బుధవారం విడుదలైన నీట్ ఫలితాలలో ప్రభుత్వ సీటు (ఎంబీబీఎస్) సాధించిన నేపథ్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి జేమ్స్ ను సన్మానించి,అభినందనలు తెలిపారు. జేమ్స్ ను అభినందించిన వారిలో మ్యాకల శ్రీనివాస్,పర్శ రాములు,మనోజ్ కుమార్,గ్రామంలో వివిధ కుల సంఘాల పెద్దలు గుడిసె అనిల్, ఐత వెంకటేశం,కొప్పెర సంతోష్ రెడ్డి,కొమురయ్య,జనార్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి,మూలే మునిందర్,మహేష్, పురుషోత్తం,వికుర్తి సాయి కుమార్ ,వీరేందర్, గుడిసె కుమార్ ,బండ మహింధర్ తదితరులు ఉన్నారు.

## మట్టి లారీలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పగలంతా మట్టి లారీల రాకపోకలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వందలాది మట్టి లారీలు అధిక లోడుతో ప్రయాణిస్తుండడంతో ప్రజలు తమ రాకపోకులకు ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడుతూ భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో పలుమార్లు మట్టి, ఇసుక లారీలు ప్రమాదాలకు గురి కావడంతో ప్రజలు వాటిని గుర్తు చేసుకుంటూ బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంలో చుట్టు గ్రామాల నుండి వివిధ అవసరాల కోసం వచ్చిన ప్రజలు లారీలు ఎదురెదురుగా పోవడంతో ట్రాఫిక్ జామ్ అయి తమ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మట్టి లారీలతో ప్రజలకు ఇబ్బందులు కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

- మర్తనపేటలో విషాదం
- మిన్నంటిన కుటుంబసభ్యుల రోదనలు

**సూర్య, కోనరావుపేట**



వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ తో యువరైతు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ముంద్రాయి విజయ్ కుమార్,విజయ దంపతుల పెద్ద కుమారుడు ముంద్రాయి సందీప్ (38) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. గురువారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఆవుల షెడ్డు కు విద్యుత్ కనెక్షన్ వైర్‌ను తన సోదరుడు సాయికుమార్‌తో కలిసి మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే గమనించిన సోదరుడు సందీప్ ను జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండ గానే మృతి చెందాడు. సందీప్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్య రమ్య, కుమారులు అశ్వంత్ కుమార్, హర్షవర్ధన్ లు ఉన్నారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు నాయకులు కోరారు.

## దాతృత్వం చాటిన పాడి ఉదయనందన్ రెడ్డి

**సూర్య, వీణవంక**



పేద విద్యార్థి ఎంబిబిఎస్ చదువుల కొరకు ఖర్చు సైతం లెక్కచేయ కుండా చదివిస్తానని యుప్ టీవి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి మాట ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల ప్రకారం... పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన తడిగొప్పుల తిరుపతికి చిన్నతనంలోనే పోలియో వచ్చి ఎడమ చేయి పడిపోయింది. ఆయన భార్య సుజాతకు ఇద్దరు కూతుళ్లు ఆశ్రిత, ఇందు ఉన్నారు. వీరిది రేక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం. ఆశ్రిత చదువు మొత్తం ప్రభుత్వ విద్యాలయాల్లోనే ఇంటర్మీడియట్ వరకు చదువుకుంది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసి ఎలాగైనా డాక్టర్ కావాలని కష్టపడి చదివి 2022వ సంవత్సరంలో నీట్ లో మంచి ర్యాంక్ సాధించి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. తన డాక్టర్ చదువు ఎలాగైనా కొనసాగించాలని యుప్ టీవి అధినేత పాడి ఉదయ నందన్ రెడ్డిని కలిసి వారి పరిస్థితిని వివరించిన వెంటనే ఉదయ నందన్ రెడ్డి వెంటనే స్పందించి నీ డాక్టర్ చదువు పూర్తయ్యే వరకు 5 సంవత్సరాలు వరకు నీకు అండగా ఉంటానని చెప్పి నా ఎంబిబిఎస్ రెండవ సంవత్సరంలో భాగంగా గురువారం వీణవంక గ్రామంలో ఆయన అనుచరులచే రూ. 25,000 వేలను అందజేశారు. ఆశ్రిత మాట్లాడుతూ పాడి ఉదయ నందన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని నేను కూడా ఉన్నత శిఖరాలను చేరుకొని సమాజ సేవలో నిమగ్నం అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, సమిడ్ల ప్రకాష్, దసారపు లోకేష్, తాళ్లపల్లి కుమారస్వామి, నాని, తోట్ల రాకేష్, బూర్గుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని జగిత్యాల పట్టణంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి,పలు అంశాలపై చర్చించారు.

## రాజన్న సేవలో ఎస్బీఐ (కార్పోరేట్ కేంద్రం) చీఫ్ జీఎం మంజు శర్మ

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారిని గురువారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (కార్పోరేట్ కేంద్రం)చీఫ్ జనరల్ మేనేజర్ మంజు శర్మ కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి స్వామివారి లడ్డూప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,కాంచనపల్లి నటరాజు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## మీ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

-బడిబాటలో మండల నోడల్ అధికారి సంటి గంగారాం..

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. మండల నోడల్ అధికారి సంటి గంగారాం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామంలో ని పిల్లల వద్దకు వెళ్లి ప్రభుత్వ బడిలో పిల్లల్ని చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. మండల నోడల్ అధికారి ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శంకరయ్య

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో గురువారం ఆటో యూనియన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా కొండ శంకరయ్య, ఉపాధ్యక్షులు దయ్యాల ప్రభాకర్ ,గౌరవ అధ్యక్షులు కట్ట రమేష్, కోశాధికారి గుడి శేఖర్ రెడ్డి లను కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నూతన యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ యూనియన్ లోని డ్రైవర్లు ,ఓనర్ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆటో యూనియన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేమ్స్‌ను సన్మానించిన న్యాయవాదులు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన ప్రభుత్వ న్యాయవాది గుడిసె సదానందం తనయుడు గుడిసె జేమ్స్ బుధవారం విడుదలైన నీట్ ఫలితాలలో ప్రభుత్వ సీటు (ఎంబీబీఎస్) సాధించిన నేపథ్యంలో పలువురు న్యాయవాదులు జేమ్స్ ను సన్మానించి,అభినందనలు తెలిపారు. జేమ్స్ ను అభినందించిన వారిలో న్యాయవాదులు బొడ్డు గంగరాజు, పర్లపల్లి అంజయ్య,దేవయ్య, తదితర న్యాయవాదులు ఉన్నారు.

# కమాన్ పూర్ మండలంలో...పార్లమెంట్ ఎన్నికల్లో తగ్గిన కాంగ్రెస్ మెజారిటీ

**-అసెంబ్లీ ఎన్నికల్లో 2760 మెజారిటీ**
**-పార్లమెంట్ ఎన్నికల్లో 1507 మెజారిటీ**
**-తగ్గిన మెజారిటీ 1253 ఓట్లు**
**-అసెంబ్లీ ఎన్నికల తర్వాత కమాన్ పూర్ మండలం లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరిన బీ. ఆర్. ఎస్ నాయకులు**
**-మెజారిటీ తగ్గడం పై కాంగ్రెస్ లో అంతర్మథనం**
**-కమాన్ పూర్ లో చేరికల పర్వంతో లాభం కన్నా "నష్టం" జరిగిందన్న చర్చ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిందనే సామెత చందంగా కమాన్ పూర్ మండలం లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మారిందని ఆ పార్టీకి చెందిన నాయకులే బహిరంగంగా పోస్టులు పెడుతూ ప్రచారం చేస్తున్న సంగతి.. అంతే కాకుండా ఆ పార్టీ సీనియర్ నాయకులు కూడా బహిరంగంగానే చర్చిస్తున్న సంఘటనలు లేకపోయిదు. ఈ చర్చ అంతా ఎందుకు జరుగుతుందంటే.. కమాన్ పూర్ మండలం లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2760 ఓట్ల ఆదిక్యత వచ్చింది. ఈ మండలం లో కాంగ్రెస్ పార్టీకి చాలా కాలం తర్వాత ఆదిక్యత రావడం వల్ల కమాన్ పూర్ మండల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం మిన్నంటింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసాక పార్లమెంట్ ఎన్నికల ముందు వరకు బీ. ఆర్. ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీ. ఆర్. ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో చేరడం తో కాంగ్రెస్ పార్టీకి ఒక కమాన్ పూర్ మండల కేంద్రంలోనే సుమారుగా 1800 నుంచి 2 వేల ఓట్లు వరకు కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యత వస్తుందని ఓ మండల స్థాయి మాజీ ప్రజా ప్రతినిధి బహిరంగంగానే ఓ టీ స్టాల్ వద్ద వ్యాఖ్యానించారు. బీ. ఆర్. ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో చేరడంతో ఆయన ఆదిక్యత పై అంచనా వేసి చెప్పడం జరిగింది. ఇంకా కొందరు కాంగ్రెస్ నాయకులు కమాన్ పూర్ మండలంలోని గ్రామాల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల కంటే మరింత మెజారిటీ వస్తుందని జోష్యాలు చెప్పారు. ఇటీవలనే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా, మండలాలు వారీగా, గ్రామాల వారీగా చివరకు బూతులు వారీగా కూడా ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పోలయ్యాయి.. ఇందులో తమ పార్టీకి వచ్చిన ఓట్లు ఎంత..? ఆదిక్యత వచ్చిందా.. లేదా.. ఇలా బేరీజు వేసుకునే పనిలో రాజకీయ పార్టీలు నిమగ్నమయ్యాయి. ఈ క్రమంలోనే అధికార కాంగ్రెస్ పార్టీలో కమాన్ పూర్ మండలంలో బీ. ఆర్. ఎస్ నుండి పెద్ద సంఖ్యలో నాయకులు చేరిన మెజారిటీ పెరగాలి కానీ ఎందుకు తగ్గింది.. అనే ప్రశ్నలు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తలెత్తుతున్నాయి. మరో వాధన ఏమిటంటే.. బీ. ఆర్. ఎస్ నుండి




చేరికలు పెరగడం వల్లనే కమాన్ పూర్ మండలం లో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చిందని లేదంటే.. ఆదిక్యత రాకపోయేదనే ప్రచారం కూడా సాగుతోంది. ఇందులో ఏది వాస్తవమో.. ఏది అవాస్తవమో.. తేల్చడం మాత్రం అంతుచిక్కని ప్రశ్నగానే మిగులుతుంది అనేది అక్షర సత్యం. ఎందుకంటే ఇది ఎవరు తేల్చలేని విషయం అనేది మనందరికీ తెలిసిందే.మరో విషయం ఏమిటంటే...కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీలో ప్రతిపక్షంలో ఉండగా అంతా ఐక్యత రాగం ఆలపించారు. కానీ అధికారంలోకి వచ్చి పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన అనంతరం వర్గ విబేధాలు పొడచూపాయి. ప్రస్తుతం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయింది అనేది బహిరంగ రహస్యమే. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కమాన్ పూర్ మండలం లో ఆదిక్యత వచ్చిందనే సంబురం ముందు వర్గ విబేధాలు ఆ పార్టీకి పెద్ద తలనొప్పిగా పరిణామించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. కమాన్ పూర్ కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాటలు ఎప్పుడు సద్దుమనుగుతాయో.. గ్రూప్ రాజకీయాల పై కాంగ్రెస్ పెద్దల నిర్ణయం పనే ఆధారపడుతుందనేది ఆధారపడి ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ లో నెలకొన్న అంతర్గత విబేధాలు ఎలా ముగుస్తాయో మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

**కమాన్ పూర్ మండలంలో.. మొత్తం పోలైన ఓట్లు**

కాంగ్రెస్ పార్టీకి, బీ. ఆర్. ఎస్ పార్టీకి, బీజేపీ పార్టీకి, గ్రామాల వారిగా పోలైన ఓట్లు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జూలపల్లి - బూత్ 41లో బీ. ఆర్. ఎస్ కు 206 ఓట్లు, కాంగ్రెస్ కు 366 ఓట్లు, బీజేపీ కి 305 ఓట్లు, జూలపల్లి - బూత్ 42లో బీ. ఆర్. ఎస్ కు 126 ఓట్లు, కాంగ్రెస్ కు 344 ఓట్లు, బీజేపీ కి 259 ఓట్లు, జూలపల్లి - బూత్ 43లో బీ. ఆర్. ఎస్ కు 126 ఓట్లు, కాంగ్రెస్ కు 291 ఓట్లు, బీజేపీ కి 272 ఓట్లు, కమాన్ పూర్ - బూత్ 44 లో బీ. ఆర్. ఎస్ కు 78 ఓట్లు, కాంగ్రెస్ కు 248 ఓట్లు, బీజేపీ కి 264 ఓట్లు, కమాన్ పూర్ - బూత్ 45 లో బీ. ఆర్. ఎస్ కు 82 ఓట్లు, కాంగ్రెస్ కు 330 ఓట్లు, బీజేపీ కి 365 ఓట్లు, కమాన్ పూర్ - బూత్ 46 లో బీ. ఆర్. ఎస్ కు 86 ఓట్లు, కాంగ్రెస్ కు 326 ఓట్లు, బీజేపీ కి 334 ఓట్లు, కమాన్ పూర్ - బూత్ 47 లో బీ. ఆర్. ఎస్ కు 53 ఓట్లు, కాంగ్రెస్ కు 368 ఓట్లు, బీజేపీ కి 233 ఓట్లు, కమాన్ పూర్ - బూత్ 48 లో బీ. ఆర్. ఎస్ కు 134 ఓట్లు, కాంగ్రెస్ కు 456 ఓట్లు, బీజేపీ కి 252 ఓట్లు, కమాన్ పూర్ -బూత్ 49 లో బీ.ఆర్. ఎస్ కు 105 ఓట్లు, కాంగ్రెస్ కు 258 ఓట్లు, బీజేపీ కి 263 ఓట్లు, కమాన్ పూర్ - బూత్ 50 లో బీ. ఆర్. ఎస్ కు 134 ఓట్లు, కాంగ్రెస్ కు 320 ఓట్లు, బీజేపీ కి 237 ఓట్లు,

గుండారంలో బూత్ 51 లో బీ. ఆర్. ఎస్ కు 238 ఓట్లు, కాంగ్రెస్ కు 306 ఓట్లు, బీజేపీ కి 252 ఓట్లు, గుండారం బూత్ 52 లో బీ. ఆర్. ఎస్ కు 175 ఓట్లు, కాంగ్రెస్ కు 310 ఓట్లు,బిజెపికి 386 ఓట్లు, పేరపల్లి బూత్ 53 లో బీ. ఆర్. ఎస్ కు 117 ఓట్లు, కాంగ్రెస్ కు 327 ఓట్లు, బీజేపీ కి 167 ఓట్లు, గొల్లపల్లి బూత్ 54 లో బీ. ఆర్. ఎస్ కు 66 ఓట్లు, కాంగ్రెస్ కు 218 ఓట్లు, బీజేపీ కి 131 ఓట్లు, రొంపికుంట బూత్ 55 లో బీ. ఆర్. ఎస్ కు 122 ఓట్లు, కాంగ్రెస్ కు 335 ఓట్లు, బీజేపీ కి 332 ఓట్లు, రొంపికుంట బూత్ 56 లో బీ. ఆర్. ఎస్ కు 112 ఓట్లు, కాంగ్రెస్ కు 449 ఓట్లు, బీజేపీ కి 191 ఓట్లు, నాగారం బూత్ 57 లో బీ. ఆర్. ఎస్ కు 124 ఓట్లు, కాంగ్రెస్ కు 291 ఓట్లు, బీజేపీ కి 211 ఓట్లు, నాగారం బూత్ 58 లో బీ. ఆర్. ఎస్ కు 86 ఓట్లు, కాంగ్రెస్ కు 270 ఓట్లు, బీజేపీ కి 116 ఓట్లు, పెంచికల్ పేట్ బూత్ 68 లో బీ. ఆర్. ఎస్ కు 221 ఓట్లు, కాంగ్రెస్ కు 289 ఓట్లు, బీజేపీ కి 121 ఓట్లు, పెంచికల్ పేట్ బూత్ 69 లో బీ. ఆర్. ఎస్ కు 192 ఓట్లు, కాంగ్రెస్ కు 264 ఓట్లు, బీజేపీ కి 168 ఓట్లు చొప్పున పోలయ్యాయి.

**గ్రామాల వారీగా వివరాలు ఈ విధంగా ఉన్నాయి:-**

జూలపల్లి లో..బీ. ఆర్. ఎస్ = 458, కాంగ్రెస్ = 1001, బీజేపీ = 836, కమాన్ పూర్ లో బీ. ఆర్. ఎస్ = 672, కాంగ్రెస్ = 2306, బీజేపీ = 1948గుండారం లో బీ. ఆర్. ఎస్ = 413, కాంగ్రెస్ = 616, బీజేపీ = 638, పేరపల్లి లో బీ. ఆర్. ఎస్ = 117, కాంగ్రెస్ = 327, బీజేపీ = 167, గొల్లపల్లి లో బీ. ఆర్. ఎస్ = 66, కాంగ్రెస్ = 218, బీజేపీ = 131, రొంపికుంట లో బీ. ఆర్. ఎస్ = 234, కాంగ్రెస్ = 784, బీజేపీ = 523, నాగారం లో బీ. ఆర్. ఎస్ = 210, కాంగ్రెస్ = 561, బీజేపీ = 327, పెంచికల్ పేట్ లో బీ. ఆర్. ఎస్ = 413, కాంగ్రెస్ = 553, బీజేపీ = 289 ఓట్లు పోలు అయ్యాయి. కమాన్ పూర్ మండలం లో మొత్తంగా ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయాంటే బీ. ఆర్. ఎస్ కు = 2583, కాంగ్రెస్ కు =6366, బీజేపీ కి =4859, మిగితా ఓట్లు.. ఇతర్లు.. నోటా కు పోలు అయ్యాయి.

## గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీనే ఉండాలి

**-రామగిరి మండల బిజెవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీనే ఉండాలని రామ గిరి మండల బిజెవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్ అన్నారు. దేశ ప్రజలు అందరూ భావించి మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ కే మళ్లీ పట్టం కట్టారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమికి సంపూర్ణ మెజారిటీ సీట్లను అందించిన దేశ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి 8 స్థానాల్లో భారీ మెజారిటీతో గెలిపించిన రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో దేశ మరియు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ విశ్వ గురువు గా నిలవాలంటే మోడీ సేవ దేశానికి ఎంతో అవసరం అన్నారు. ఎక్కడో పదోవ స్థానంలో ఉన్న భారతదేశాన్ని ఐదో స్థానానికి తీసుకొచ్చిన ఘనత కేవలం నరేంద్ర మోడీ కి దక్కిందని, అదే విధంగా రానున్న రోజుల్లో భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయగలిగే సత్తా ఒక్క బీజేపీ పార్టీకే ఉందన్నారు ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో రామగిరి మండలంలో రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో బైక్ లతో భారీ విజయోత్సవ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు శివప్రసాద్ నాగరాజు అజయ్ మణికంఠ రాజేష్ రత్నపూర్ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తుల అరెస్ట్

**సూర్య, రాయికల్**

వివిధ కేసులలో నిందితులుగా ఉండి,కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ పట్టణానికి చెందిన చెవులమద్ది శివ కుమార్,మహమ్మద్ నబీ మరియు మూటపల్లి గ్రామానికి చెందిన మార్గం సాయి కుమార్ అను వ్యక్తుల మీద గతంలో వేరు వేరుగా కేసులు నమోదు అయినవి.వారు గత కొంత కాలంగా కోర్టు ట్రయల్ కు హాజరు అవ్వకుండా తప్పించుకు తిరుగుతుండటం వల్ల,కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినది. దీంతో ఇట్టి వ్యక్తులను అరెస్టు చేసి,కోర్టులో హాజరు పరచగా,కోర్టు వారిని జైలు కు పంపడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా తీకుట్ల మొగిలి నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం పేరపెల్లి గ్రామానికి చెందిన తీకుట్ల మొగిలి ని మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య నియామక పత్రాన్ని అందజేశారు. గత రెండు దశాబ్దాలుగా దళిత జాతి ఐక్యత అభ్యున్నతి కోసం చేస్తున్న కృషిని మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తూ ముఖ్యంగా మాల జాతి కోసం పనిచేస్తూ గతంలో జిల్లా కార్యదర్శిగా పనిచేసి మాలల ఐక్యత కోసం కృషి చేసిన తీకుట్ల మొగిలి నీ రాష్ట్ర కార్యదర్శిగా తీసుకుంటూ మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. మాలల హక్కుల కోసం పోరాడుతానని దళిత జాతి అభ్యున్నతి కోసం ముందుకెళ్తామని రాష్ట్ర కార్యదర్శి తీకుట్ల మొగిలి తెలిపారు.

## కాలనీలో సమస్యలు తీర్చాలని వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని శ్రీనివా స సిటీ కేబుల్ పక్కన గల కాల నీలో సమస్యలు తీర్చాలని కోరుతూ మున్సిపల్ కమిషన ర్ జగదీశ్వర్ గౌడ్ కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ,సిసి రోడ్డు,త్రాగునీటి సమస్యలు ఉన్నాయని,గతంలో అధికారుల దృష్టికి సైతం తీసుకురావడం జరిగిందని ఇప్పటికి సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు.కాలనీకి వచ్చే దారిలో ఓ వ్యక్తి కాలనీవాసుల వాహనాలు,అలాగే త్రాగునీటి ట్యాంకర్ రాకుండా అడ్డుకుంటున్నారని,అట్టి వ్యక్తిపై చర్య తీసుకుని,కాలనీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.

## ఇటుక బట్టిలో ట్రాక్టర్ డీ కొని బాలుడు మృతి

**సూర్య, మేడిపల్లి**

బిమండలకేంద్రంలోనీ వి ఏస్ ఆర్ ఇటుకబట్టిలో సారథి పొప్ మహిళా ఇటుకబట్టి ఒరిస్సా కూలి యొక్క 18నెలల నిఖిల్ పొప్ అనే బాలుడు గురువారం రోజు ఇటులబట్టి ఖాళీ స్థలంలో ఆడుకొనుచుండగా అజాగ్రత్తగా ట్రాక్టర్ ను నడిపిన ట్రాక్టర్ డ్రైవర్ కమల్ మజాహి బాలుడిని డీ కొట్టగా బాలుని తలకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే ఇటుక బట్టి హెనర్ చెన్నబోయిన ప్రసాద్ కార్ లో జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ బాలున్ని పరిశీలించి బాలుడు చనిపోయినట్లు నిర్ధారించాడు.ఇటుక బట్టి లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేసిన ఇటుక బట్టి ఓనర్ ప్రసాద్,నిర్లక్ష్యంగా ట్రాక్టర్ ను నడిపిన డ్రైవర్ కమల్ మజాహి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ రాజ్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కట్టింది రూ.వేలల్లో.. తోడింది రూ.కోట్లలో...





### -ముర్ మూర్‌లో భారీ మట్టి కుంభకోణం
### -'మామూలు'గా తీసుకుంటున్న అధికారులు

**సూర్య గోదావరిఖని**

చెరువంటే నీళ్లనుకుంటాం. చేపలు కూడా పెంచ వచ్చు అనుకుంటాం. కానీ ఇవాళ అక్రమార్కుల కు, దోపిడీదార్లకు చెరువు మట్టి కూడా ఓ కాసుల పంట గా మారింది. ఇసుక, కొండలు... చివరకు చెరువులో మట్టి కూడా ఇక్కడి కొంతమంది ప్రజాప్రతినిధులకు ఆదాయం ఇచ్చే కాసుల పంటగా మారిందనే చెప్పుకోవచ్చు. చెరువులో పూడిక వల్ల నీటి నిల్వలు తగ్గుతాయి. దీంతో అప్పుడప్పుడు మట్టిని తొలగిస్తారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో సిల్ట్ తీస్తే ఆ మట్టితో చెరువుచుట్టూ గట్టు పటిష్టం చేయాలి. గట్టు బాగా ఉంటే రైతుల వ్యవసాయ భూములు పల్లగా ఉంటే, వాటిని మెరక చేసుకోవడానికి ఉపయోగించుకోవచ్చు.

కానీ ఇవాళ రామగుండం నియోజకవర్గంలోని పలు చెరువులు అక్రమార్కులు, దోపిడీదారులు దోచుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వివరాల్లోకి వెళితే ఇక్కడి అంతర్గాం మండలం ముర్ మూర్ గ్రామ శివారులోని 383 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ భూమితో పాటు చెరువులోని మట్టిని తీసుకునేందుకు కొంతమంది బ్రిక్ ఇండస్ట్రీస్ వారికి ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. ఇక్కడ వరకు బాగానే ఉంది అసలు కథ ఇప్పుడు మొదలవుతుంది. అనుమతులు పొందిన అతి తక్కువ మెట్రిక్ టన్నుల కు గాను సంబంధిత బ్రిక్ ఇండస్ట్రీస్ వారు రాయల్టీ క్రింద ప్రభుత్వానికి చెల్లించేది రూ.వేలల్లో ఉండగా.. తోడుకున్నది మాత్రం రూ.కోట్ల రూపాయల విలువచేసే మట్టి అనేది ప్రత్యక్షంగా చూసిన వారికి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వాస్తవంగా చెరువు నుండి మట్టిని తీసే సమయంలో తీసిన మట్టిని సంబంధిత బ్రిక్స్ ఇండస్ట్రీస్ వారు వారికి సంబంధించిన ఇండస్ట్రీకి ఆ మట్టిని తరలించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం ముర్ మూర్ చెరువు సమీపంలో మట్టిని కుప్పలుగా పోయడం చూస్తుంటే, అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. ఇక్కడ ఉన్న మట్టి కుప్పలను పరిశీలిస్తే కోట్ల రూపాయల విలువచేసే మట్టిని డంప్ చేశారనేది చూసినవారు ఎవరైనా చెబుతారు. మట్టి తీసే సమయంలో కూడా సంబంధిత ఇండస్ట్రీస్ వారువాల్టా చట్టానికి తూట్లు పొడివడమే కాకుండా, భారీ అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాలపై సంబంధిత ఇరిగేషన్ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అధికారులు అందుబాటులోకి రాకపోవడంతో పాటు, అసలు ఎంత మట్టి తీసుకునేందుకు అనుమతులు ఇచ్చారు, ఎంత మట్టిని తీశారు అనేదానిపై అధికారుల వద్ద స్పష్టమైన లెక్కలు లేకపోవడం కొసమెరుపు.



## పరామర్శ

**సూర్య మేడిపల్లి**

బిమండలంలోని దమ్మన్న పేట్ గ్రామంలో ఈదురు గాలులకు రేకులు మీదపడగా గాయపడిన ఏనుగు తిరుపతి రెడ్డి,రోడ్డు ప్రమాదంలో గాయపడిన చేరు పుల్లయ్య,పిడుగుపాటుకు గుర్రై వెంకట్ రావు పేట్ గ్రామానికి చెందిన కొంగ గంగా నర్సయ్య మృతిచెందగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తొకలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన వైద్యశాలలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాలలో తనతో పాటు మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు, బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,నాయకులు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు...

**- మండల వ్యవసాయ అధికారి దీపిక....**

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అమ్మక పేట గ్రామంలోని పలు ఎరువుల దుకాణాలను గురువారం మండల వ్యవసాయ అధికారి దీపిక ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న నిల్వలను విత్తనాల నాణ్యత ప్రమాణాలను రిజిస్టర్లను పరిశీలించారు. విత్తనాలు ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు బోర్డుపై రాయాలన్నారు తెలిపారు. అధిక ధరలకు విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసిన తరువాత తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని రైతులకు సూచించారు.



## భూషణ్ రావు పేటలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని భూషణ్ రావు పేటలో గురువారం కోరుట్ల శ్రీ సాయి హాస్పిటల్ వైద్యులు ఉచిత వైద్య శిబిరంను ఎర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో చెవి, ముక్కు, గొంతు బాధితులకు వైద్యులు మౌనిక, దివ్య ప్రసన్న లు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది కి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మన్ లోక బాపు రెడ్డి, మాజీ సర్పంచ్ కూన సులోచన - శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య

**- ఎం ఈ ఓ ఆనందరావు**

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నట్లు ఎం ఈ ఓ ఆనందరావు పేర్కొన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా గురు వారం మండలంలోని అంబారిపేట, సిరికొండ, కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిసాన్ రావు, శ్రీనివాస్,అర్జున్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఉచిత విద్యతో పాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాం, స్కాలర్ షిప్, మౌలిక వసతులు కల్పించనున్నట్లు అయన వివరించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లంలో బొదిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో దూలూరు, తక్కళ్లపల్లి, సిరికొండ గ్రామాల్లో ప్రాదానోపా ద్యాయులు, ఉపాధ్యాయులు ఆల్లె పరమేశ్వర్, రవీందర్, భారతి,వెంకటేశం, మామిడిపెల్లి శ్రీనివాస్, చౌడాల విష్ణు, శ్రీహరి, రాజు, చంద్ర మౌళి, సుజాత, శ్రావణి తదితరులు ఉన్నారు.





## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించిన జిల్లా అధికారులు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో గల ఉర్దూ మీడియం, వడ్డేర కాలని,ఇంద్రా నగర్ కాలనీ అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను జగిత్యాల జిల్లా ఇరిగేషన్ శాఖ ఈఈ నారాయ ణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల పునః ప్రారంభం అయ్యేలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట డిఈ భాస్కర్, ఏఈ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## బండిసంజయ్‌ని ఎంపిగా గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదములు

**– బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ.**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల తొమ్మిది ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిజేశారు. అజయ్ వర్మ గురువారం కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసినా బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ కేంద్ర మంత్రి పదవి కరీంనగర్ కు రావాలని ఆశభావం వ్యక్తం చేసారు. బిజెపిని గడపగడపకు గ్రామ గ్రామానికి తీసుకు వెళ్లినటువంటి యువశక్తి తెలంగాణ చత్రపతి శివాజీ లాగా హిందూ ధర్మం కోసం హిందువులను ఏకం చేస్తూ హిందువులను ఓటు బ్యాంకు గా మారుస్తూ తన కంటూ ఒక ప్రత్యేకతను తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకున్నటువంటి వ్యక్తి బండి సంజయ్, అని తెలిపారు.



## పనులు వేగవంతం చేయాలి

**- ఎంపీపీ రవళి వంశీందర్**

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రంలో ముత్తంపేట కొండగట్టు లోని ప్రభుత్వ పాఠశాలలోని చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ రవళి వంశీందర్ అన్నారు. గురువారం పాఠశాలలోని జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవళి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో మండలాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుతో బర్రె మృతి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట ఈశ్వరమ్మకు చెందిన బర్రె పిడుగుపాటుకు గురువారం సాయంత్రం మృతి చెందింది. వివరాల ప్రకారం.. ఈశ్వరమ్మ ఇటీవల గేదెను సుమారు రూ.50 వేలతో కొనుగోలు చేసింది. కాగా గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈదురు గాలులతో పాటు ఇంటి సమీపంలో చెట్టుకు కట్టేసిన బర్రె పై పిడుగు పడింది. దీంతో బర్రె అక్కడికక్కడే మృతి చెందింది. బర్రె మృతితో బాధిత కుటుంబ రోదనలు మిన్నంటాయి.